క్లుప్తంగా

ముగిసిన జై సంతోషిమాత జయంతి ఉత్సవాలు

పాయకాపురం(విజయవాడరూరల్): పాయకాపురంలో కొలువై ఉన్న జై సంతోషిమాత జయంతి ఉత్సవాలు శనివారం ముగిశాయి. గత నెల 30వ తేదీ నుంచి నాలుగు రోజుల పాటు జరిగిన అమ్మవారి జయంతి ఉత్సవాల్లో భక్తులు విశేషంగా వచ్చి అమ్మవారికి పూజలు నిర్వహించారు. చివరి రోజు వేలాది మంది భక్తులకు అమ్మవారి అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఆలయ ఆవరణలో కమిటీ అధ్యక్షుడు చిన్ని చిట్టిబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి భక్తజనం నిరంతరం తోడ్పాటునందిస్తూ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు తరలివచ్చిన భక్త జనానికి అమ్మవారి కృపాకటాక్షాలు లభించాలని కోరారు. వైఎస్సార్ సీపీ నగర ప్రధాన కార్యదర్శి అలంపూరు విజయ్ ముఖ్య అతిథులుగా పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆలయ కమిటీ పెద్దలు సీమండ్ల నాగేశ్వరావు, మార్కెండేయులు, సునీల్, త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

దాసాంజనేయునికి సింధూర పూజలు

మధురానగర్(విజయవాడసెంట్రల్):మాచవరం దాసాంజనేయ స్వామివారి దేవాలయంలో శ్రావణ మాసం శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు విశేష అర్చనలు జరిగాయి. స్వామివారికి ప్రీతికరమైన రోజు కావటంతో పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ అర్చకులు స్వామివారికి సింధూరం, ఆకుపూజలు నిర్వహించారు.

5, 7 తేదీల్లో విద్యార్థులకు పోటీలు

పటమట(విజయవాడతూర్పు): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ – అర్బన్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్, విజయవాడ నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 5న స్వచ్ఛమైన గాలి, నీలి ఆకాశం నాలుగో అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు పలు పోటీలు నిర్వహిస్తున్నామని కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 5,7 తేదీల్లో నిర్వహించే ఈ దినోత్సవంలో 5వ తేదీన ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలోపాఠశాల విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు, సైన్స్ ఫెయిర్, ప్రయోగాలు, సృజనాత్మక పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. 7న సైకిల్ థాన్ – వాక్ థాన్ ఈట్ స్ట్రీట్ నుంచి ప్రారంభిస్తామని పేర్కొన్నారు. బెంజ్ సర్కిల్ వరకు పర్యావరణ అనుకూలమైన రవాణా విధానాల వినియోగాన్ని ప్రోత్సహించడంతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలిని లక్ష్యంగా పెట్టుకోవాలని సైకిల్ థాన్ – వాక్ థాన్ నిర్వహిస్తున్నామన్నారు. ఆయా తేదీల్లో జరిగే కార్యక్రమంలో నగరవాసులు పాల్గొనాలని కోరారు.

దుర్గాపురంలో సీపీఐ సమర భేరి

మధురానగర్(విజయవాడసెంట్రల్):దుర్గాపురం వార్డు సచివాలయం వద్ద శనివారం కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీపీఎం సమర భేరి నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం నేతలు కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల నిత్యావసర ధరలు అదుపులేకుండా పెరిగిపోతున్నా పట్టించుకోవటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏ మాల్యాద్రి, సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణ, శివ, ఆశ తదితరులు పాల్గొన్నారు.

నూతన వధువుకు బంగారు మంగళ సూత్రాల వితరణ



భవానీపురం(విజయవాడపశ్చిమ):విజయవాడ అజిత్‌సింగ్‌నగర్ పైపులరోడ్ చెందిన నూతన వధువు వెంకట సాయి శ్రావణి జ్యోతికి అప్పన వెంకట కృష్ణయ్య కామేశ్వరమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అప్పన వెంకట సత్య సాయి బాబు, వాసవి క్లబ్ విజయవాడ లోటస్ ప్రెసిడెంట్ అప్పన మధురవాణి బంగారు మంగళ సూత్రాలు, పట్టు వస్త్రాలు వితరణ చేశారు. విజయవాడకు చెందిన నూతన వధూవరులు వెంకట సాయి శ్రావణి జ్యోతి, వెంకట నవీన్‌ల వివాహం ఈ నెల 6వ తేదీ రాత్రి 11 గంటలకు ద్వారకా తిరుమలలోని ఎస్‌వీఎస్ కల్యాణ మండపంలో జరుగనుంది. ఈ క్రమంలో వన్‌టౌన్‌లోని ట్రస్ట్ కార్యాలయంలో శనివారం సత్యసాయి బాబు, మధురవాణిలు నూతన వధువును ఆశీర్వదించి మంగళ సూత్రాలు, పట్టుబట్టలు, పండ్లు అందజేశారు.

జయసూర్యకు నివాళి

పెనమలూరు: ఫిలిప్పీన్స్‌లో రోడ్డు ప్రమాదానికి గురై మరణించిన మెడిసిన్ చదువుతున్న యనమలకుదురుకు చెందిన అయోధ్య జయసూర్యకు ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి ఘన నివాళులర్పించారు. గత నెల 20వ తేదీన బైక్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మృతి చెందాడు. జయసూర్య మృతదేహాన్ని ఫిలిప్పీన్స్ నుంచి శుక్రవారం తీసుకొచ్చారు.

పేదల గుండెల్లో వైఎస్సార్ చెరగని ముద్ర

పార్టీ జిల్లా కార్యాలయంలో మహానేతకు ఘన నివాళి

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న మహనీయుడు మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని పశ్చిమ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు కొనియాడారు. భవానీపురంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ జిల్లా కార్యాలయంలో వైఎస్సార్ వర్ధంతి జిల్లా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు, ఎమ్మెల్యే మల్లాది విష్ణు, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త దేవినేని అవినాష్ పాల్గొని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ మహానేత వైఎస్సార్ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని చెప్పారు. ఆరోగ్యశ్రీ, ఫీజురీయింబర్స్‌మెంట్ వంటి గొప్ప పథకాలను అందించి ప్రజల మనిషిగా మారారని తెలిపారు. ఆయన మరణ వార్త విన్న వెంటనే ఎన్నో గుండెలు ఆగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన తన జనరంజక పాలనతో ప్రజలతో మమేకమయ్యారని పేర్కొన్నారు. వైఎస్సార్ పాలనలో ప్రజలు సుఖశాంతులతో జీవించారన్నారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆయన తండ్రి ఆశయాలను కొనసాగిస్తున్నారని స్పష్టం చేశారు. గతంలో చంద్రబాబు ప్రజలను మోసం చేశాడని విమర్శించారు. వైఎస్సార్ కన్న కలలను నిజం చేస్తున్న వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి అని తెలిపారు. కార్యక్రమంలో డెప్యూటీ మేయర్లు బెల్లం దుర్గ, అవుతు శ్రీ శైలజ రెడ్డి,కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషు,దుర్గ గుడి చైర్మన్ కర్నాటి రాంబాబు,ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బండి పుణ్యశీల,దుర్గ గుడి మాజీ చైర్మన్ పైలా సోమి నాయుడు, జిల్లా వక్ఫ్ బోర్డ్ అధ్యక్షులు గౌస్ మొహిద్దీన్, పశ్చిమ నగర వైకాపా కార్పొరేటర్లు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు డైరెక్టర్లు, పార్టీ జిల్లా కమిటీ, పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు, పార్టీ నాయకులూ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల హృదయాలను గెలిచిన వైఎస్సార్

సత్యనారాయణపురం(విజయవాడసెంట్రల్):రాష్ట్ర ప్రజల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పనిచేశారని, ఆయన స్ఫూర్తితోనే నేడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో సుపరిపాలన కొనసాగుతుందని 33వ డివిజన్ కార్పొరేటర్ శర్వాణీమూర్తి తెలిపారు. వైఎస్సార్ సీపీ 33వ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం సత్యనారాయణపురం, శివాజీకేఫ్ సెంటర్‌లో వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. మహానేత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు దోనేపూడి శ్రీనివాసరావు, కమ్మిలి రత్నకుమార్, మైలవరపు రామకృష్ణ, లంకా బాబు, టి.గోపాల్, ప్రసాద్, చాంద్‌శర్మ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పాయకాపురం(విజయవాడరూరల్): మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేపట్టిన విప్లవాత్మక నిర్ణయాలతో ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. 62వ డివిజన్ ఎల్‌బీఎస్ నగర్లోని మూడు బొమ్మల సెంటర్లో కార్పొరేటర్ అలంపూరు విజయలక్ష్మి, పార్టీ నాయకులతో కలిసి వైఎస్ రాజశేఖరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదప్రజలకు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఖరీదైన వైద్య సేవలను అమలు చేశారని, విద్యార్థులు ఉన్నత చదువుల కోసం ఫీజు రీయింబర్స్‌మెంట్, జలయజ్ఞం పేరుతో ప్రాజెక్టుల నిర్మాణం లాంటి విప్లవాత్మక నిర్ణయాలు తీసుకొని అమలు చేశారన్నారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. శాంతినగర్లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 14వ వర్ధంతిలో కార్పొరేటర్ ఉమ్మడి రమాదేవి వెంకట్రావ్, పార్టీ నాయకులతో కలిసి వైఎస్ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం డివిజన్లో రెండు చోట్ల జరిగిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని అన్నదానం చేశారు. పార్టీ నాయకులు ఉమ్మడి వెంకట్రావు, నాలం బాబు, నాగిరెడ్డి, రంగారెడ్డి, కె.వీరబాబు, అలంపూరు విజయ్, రామిరెడ్డి, మస్తాన్, హైమావతి, సుభాన్ తదితరులు పాల్గొన్నారు. 63వ డివిజన్ రాజీవ్‌నగర్లో కార్పొరేటర్ మోదుగుల తిరుపతమ్మ పార్టీ నాయకులు పసుపులేటి యేసు, మోదుగుల గణేష్, సిహెచ్. రవితో కలిసి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి నివాళులర్పించారు. 64వ డివిజన్ కండ్రిక లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి కార్యక్రమం కార్పొరేటర్ యరగొర్ల తిరుపతమ్మ ఆధ్వర్యంలో జరిగింది. ఎన్టీఆర్ జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ కార్యదర్శి మేడా రమేష్, పార్టీ నాయకులు యరగొర్ల శ్రీరాములు, జి.శివ, ఇస్మాయిల్, తదితరులు పాల్గొని వైఎస్ విగ్రహానికి నివాళులర్పించారు. సాయంత్రం జరిగిన వైఎస్ వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్లాది విష్ణు పాల్గొని పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. విలేజి కండ్రికలో సొసైటీ చైర్మన్ మూలగోళ్ళ రవీంద్రరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు.

గాంధీనగర్(విజయాడసెంట్రల్): పేదల గుండె చప్పుడు వైఎస్ రాజశేఖరరెడ్డి అని సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని ప్రతి డివిజన్‌లో ఘనంగా నిర్వహించారు, వైఎస్సార్ సీపీ శ్రేణులు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. లెనిన్‌సెంటర్‌లో హాకర్స్ యూనియన్, 23వ డివిజన్ ఇన్‌చార్జి ఆత్మకూరి సుబ్బారావు ఆధ్వర్యంలో వైఎస్ చిత్రపటానికి మల్లాది విష్ణు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆహారపు పొట్లాలను పంపిణీ చేశారు. ఆలిండియా కృష్ణ–మహేష్ బాబు ఫ్యాన్స్ రాష్ట్ర అధ్యక్షుడు కె. సుధాస్వామి, బండా వెంకటేశ్వర్లు, విజయ కృష్ణా సూపర్ బజార్ చైర్మన్ మానం వెంకటేశ్వరరావు, వెన్నా రత్నారావు తదితరులు పాల్గొన్నారు. బందరు రోడ్డులోని ఠాగూర్ గ్రంథాలయంలో సంస్థ చైర్మన్ జమల పూర్ణమ్మ ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి పూల మాల వేసి ఆమె నివాళులర్పించారు.

వాడవాడలా వైఎస్సార్ వర్ధంతి

మధురానగర్(విజయవాడసెంట్రల్): బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని ఎమ్మెల్యే మల్లాది విష్ణు కొనియాడారు. 31వ డివిజన్ ముత్యాలంపాడు, అంబేద్కర్ కాలనీలో కార్పొరేటర్ పెనుమత్స శిరీష ఆధ్వర్యాన డాక్టర్ వైఎస్ వర్ధంతి నిర్వహించారు. ఎమ్మెల్యే విష్ణు డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పేదలకు పండ్లు, మిఠాయిలు, నలుగురు చిరు వ్యాపారులకు టిఫిన్ బండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ డివిజన్ అధ్యక్షులు పెనుమత్స సత్యం, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు. 26వ డివిజన్ చుట్టుగుంట వైఎస్సార్ సీపీ కార్యాలయంలో డివిజన్ ఇన్‌చార్జి అంగిరేకుల నాగేశ్వరరావు డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాలులర్పించారు. వైఎస్సార్ సీపీ నాయకులు కె.నాగాంజనేయులు, పారా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. 27వ డివిజన్‌లో కార్పొరేటర్ కొండాయగుంట మల్లీశ్వరి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. 30వ డివిజన్ దేవీనగర్‌లో కార్పొరేటర్ బీహెచ్‌ఎస్‌వీ జానారెడ్డి ఆధ్వర్యాన సుమారు 2,500 మందికి అన్నదానం చేశారు. తొలుత డాక్టర్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. 29వ డివిజన్ మధురానగర్‌లో డాక్టర్ వైఎస్ రాజశేఖరెడ్డి చిత్రపటానికి కార్పొరేటర్ కొంగితల లక్ష్మీపతితో కలిసి ఎమ్మెల్యే మల్లాది విష్ణు పూలమాల వేసి నివాళులర్పించారు. 32వ డివిజన్ అయోధ్యనగర్‌లో డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్యే మల్లాది విష్ణు, కో ఆప్షన్ సభ్యురాలు గుండె సుభాషిణీతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ నాయకులు గుండే సుందర్‌పాల్ తదితరులు పాల్గొన్నారు. అరండల్‌పేటలో నాయకులు బంకా భాస్కర్ ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు.

వైఎస్సార్‌ది మహోన్నత వ్యక్తిత్వం

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డిది మహోన్నత వ్యక్తిత్వమని సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, పశ్చిమ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు కొనియాడారు. పోలీసు కంట్రోల్ రూం ఎదుట ఉన్న వైఎస్సార్ పార్క్‌లో మహానేత వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి 14వ వర్ధంతి కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. పార్క్‌లోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వ్యక్తిత్వం నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. ఆయన ప్రతి పక్షంలో ఉన్నప్పుడు ఏ విధంగా ప్రజల పక్షం వహించాలి, అధికారంలో ఉంటే ప్రజలకే ఏయే మేళ్లు చేయాలని బాగా తెలిసిన వ్యక్తి అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనేక పర్యాయాలు ఎమ్మెల్యేగా, ఎంపీగా పనిచేశారన్నారు. అలాగే సుదీర్ఘ పాదయాత్ర చేసి అధికారం చేపట్టారని, రెండు పర్యాయాలు ముఖ్యమంత్రిగా చేసి ప్రజల మన్ననలు పొందారని చెప్పారు. పరిపాలనలో సమూల మార్పులు తీసుకొచ్చారన్నారు. అనేక సంస్కరణలు చేపట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపారన్నారు. ఆయన ప్రవేశపెట్టిన ఆరోగ్య శ్రీ, ఫీజురీయింబర్స్‌మెంట్ పథకాలు చరిత్రలో నిలిచిపోయాయన్నారు. 108 వాహనాన్ని చూస్తే వైఎస్సారే గుర్తు కొస్తారన్నారు. ఆయన హయాంలో యావత్ భారతదేశం మన రాష్ట్రం వైపే చూసిందన్నారు. ఆయన మరణం దురదృష్టకరమని, ఎన్నో గుండెలు ఆగిపోయాయన్నారు. నేడు ఆయన తనయుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో రాష్ట్రానికి ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. వైఎస్సార్ ఆశయ సాధనకు పాటుపడుతున్నారన్నారు. తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త దేవినేని అవినాష్, ఆసిఫ్, కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్):నిరుపేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు అనేక విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన మహోన్నత వ్యక్తి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని, యావత్ దేశం గర్వించదగిన ఆ మహనీయుడి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. న్యూరాజరాజేశ్వరీపేట, సింగ్‌నగర్, నందమూరినగర్, వాంబేకాలనీ ప్రాంతాల్లో శనివారం వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం డెప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజ ఆధ్వర్యంలో స్థానిక ప్రజలకు తోపుడు బండ్లు, బడ్డీకొట్లు, పండ్లు పంపిణీ చేశారు.

57వ డివిజన్ న్యూరాజరాజేశ్వరీపేటలో కార్పొరేటర్ ఇసరపు దేవి పాల్గొని వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు. నాయకులు ఇసరపు రాజు, కాళ్ల ఆదినారాయణ, బాల, పఠాన్ నజీర్‌ఖాన్, శ్రీనివాసరెడ్డి, చెన్నారెడ్డి, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

58వ డివిజన్‌లో డెప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నందమూరినగర్ సెంటర్‌లో వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. ఎమ్మెల్యే మల్లాది విష్ణు, డెప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజలు స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు 6 తోపుడు బళ్ళు, రెండు బడ్డీ కోట్లు పంపిణీ చేశారు. రాత్రి 4 వేల మందికి భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అవుతు శ్రీనివాస్ రెడ్డి, ఉమ్మడి వెంకట్రావ్, అప్రోజ్, మహేశ్వరి, తోపుల వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. స్థానిక 59వ డివిజన్‌లోని ఎమ్మెల్సీ ఎండీ రుహుల్లా కార్యాలయం వద్ద కార్పొరేటర్ ఎండి షాహినా సుల్తానా హఫీజుల్లా పాల్గొని వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. నందేపు సురేష్ , కృష్ణ , భూమా రమేష్ ,ఆసిఫ్, సమీర్, మున్నా, కొండా జయలక్ష్మి , అరుణ , నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

60వ డివిజన్ వాంబే కాలనీలో జనంలో మనం స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ పొదిగింటి నాగరాజు ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి జరిగింది. సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు పాల్గొని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు బెవర నారాయణ, బత్తుల దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.


పోలీసు కంట్రోల్ రూం ఎదుట వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యేలు మల్లాది విష్ణు, వెలంపల్లి శ్రీనివాసరావు, తూర్పు ఇన్‌చార్జి అవినాష్ తదితరులు


వాంబేకాలనీలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే విష్ణు, వైఎస్సార్ సీపీ నాయకులు


అంబేడ్కర్ కాలనీలో డాక్టర్ వైఎస్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మల్లాది విష్ణు


గిరిపురంలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మల్లాది విష్ణు, కార్పొరేటర్ అనిత తదితరులు

అపర భగీరథుడు వైఎస్సార్...

మధురానగర్(విజయవాడసెంట్రల్): అపర భగీరథుడు, ఆరోగ్యశ్రీ ప్రదాత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఏపీ ఫైబర్ నెట్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పూనూరు గౌతంరెడ్డి కొనియాడారు. సత్యనారాయణపురం భగత్‌సింగ్ రోడ్డులోని వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ కార్యాలయంలో శనివారం మహానేత డాక్టర్ వర్ధంతి నిర్వహించారు. ముఖ్య అతిథిగా గౌతంరెడ్డి పాల్గొని వైఎస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అందించిన పథకాలు, సేవల ద్వారా ప్రతి ఒక్కరి హృదయాల్లో ఎన్నటికీ నిలిచే ఉంటారని తెలిపారు. అనంతరం పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ యాదల శ్రీనివాసరావు, బల్లం కిషోర్, గుడ్డేటి అనిల్ కుమార్, ఎం కోటి, దుర్గారావు, కమ్మిలి రత్నకుమార్, పి రాజేష్, సిహెచ్ రమేష్, దత్తు, ప్రభు, జి దుర్గాప్రసాద్, స్వామి, కోటి, రణ దేవ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు. 26వ డివిజన్ మారుతీనగర్‌లో యాదవ సంఘం సెంట్రల్ నియోజకవర్గం అధ్యక్షులు అంగిరేకుల నాగేశ్వరరావు ఆధ్వర్యాన వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమం జరిగింది. పేదలకు పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు.


వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న డాక్టర్ పూనూరు గౌతంరెడ్డి


వైఎస్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మల్లాది విష్ణు, కార్పొరేటర్ విజయలక్ష్మి


శివాజీకేఫ్ సెంటర్‌లో వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ శర్వాణిమూర్తి


చిరు వ్యాపారం కోసం మహిళకు బడ్డీకొట్టు అందచేస్తున్న ఎమ్మెల్యే విష్ణు, కార్పొరేటర్ అనిత


26వ డివిజన్‌లో లబ్ధిదారులతో కలిసి వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాగేశ్వరరావు


30వ డివిజన్ కార్పొరేటర్ కార్యాలయంలో వైఎస్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నేతలు


27వ డివిజన్‌లో నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ కొండాయగుంట మల్లీశ్వరి


భోజనాలు వడ్డిస్తున్న ఎమ్మెల్యే విష్ణు

పేదల గుండెల్లో వైఎస్సార్ చిరస్మరణీయుడు

లబ్బీపేట(విజయవాడతూర్పు): పేదల గుండెల్లో చిరస్మరణీయుడుగా నిలిచిన మేరునగధీరుడు వైఎస్సార్ అని సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి 14వ వర్ధంతిని పురస్కరించుకుని 24వ డివిజన్‌లోని వైఎస్సార్ విగ్రహానికి ఎమ్మెల్యే విష్ణు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కుక్కల అనిత ఆధ్వర్యంలో గిరిపురానికి చెందిన ఇద్దరు మహిళలు, కస్తూరిభాయిపేటకు చెందిన ఇద్దరికి స్వయం ఉపాధి పొందేందుకు మూడు బడ్డీకొట్లు, ఒక తోపుడు బండి అందచేశారు. కార్యక్రమంలో బెల్లపు వెంకట్రావు, బొంగరాల భాస్కరరావు, మోహనరావు, సుబ్బారావు, మరియరాణి, కుక్కల రమేష్ తదితరులు పాల్గొన్నారు.


నందమూరినగర్‌లో తోపుడు బండ్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే విష్ణు, డెప్యూటీ మేయర్


న్యూఆర్‌ఆర్‌పేటలో వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ దేవి


సింగ్‌నగర్‌లో వృద్ధులకు పండ్లు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ షాహీనాసుల్తానా

స్వరలయ రాగ సమన్వితం మృదంగ లయ విన్యాసం

విజయవాడ కల్చరల్:లయనాద కళా స్రవంతి ఆధ్వర్యంలో దుర్గాపురంలోని శివరామకృష్ణ క్షేత్రంలో వారం రోజులుగా నిర్వహిస్తున్న లంకా వెంకటేశ్వర్లు సంస్మరణ సంగీతోత్సవాలు శనివారం ముగిసాయి. ఆర్.విజయలక్ష్మి వయొలిన్‌పై సద్గురువు కీర్తనలు మధురంగా పలికించారు. గాయక సార్వభౌమ పారుపల్లి రామకృష్ణయ్య పంతులు సంగీత విద్యార్థులు నిర్వహించిన లయ విన్యాసం స్వర రాగ తాళ యుక్తంగా సాగింది. చివరిగా యువ సంగీత కళాకారిణులు లంకా తేజస్వి, నడిమర్తి లోహిత దత్త త్యాగరాజ స్వామి, ముత్తుస్వామి, దీక్షితార్, శ్యామశాస్త్రి, అన్నమయ్య సంకీర్తనలతోపాటు జయము జయము రామానాథ, వరలక్ష్మీ నమోస్తుతే, ఉపచారములు, సదా చలేశ్వర స్వామి, పరదానమిచ్చితే కీర్తనలు ఆలపించారు. కె.ఆదినారాయణ, కె.అరవింద్ మృదంగంపై గాయత్రి విభావరి వయొలిన్‌పై వాద్య సహకారం అందించారు. నిర్వాహకులు సంగీత కళాకారులను ఆత్మీయంగా సత్కరించారు.



పారుపల్లి రామకృష్ణయ్య పంతులు విద్యార్థుల లయ విన్యాసం

అభాగ్యులకు అండగా వైఎస్సార్ పింఛను కానుక

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): అభాగ్యులకు వైఎస్సార్ పెన్షన్ కానుక కొండంత అండగా నిలుస్తుందని 57వ డివిజన్ కార్పొరేటర్ ఇసరపు దేవి అన్నారు. ఆ డివిజన్‌లో నూతనంగా మంజూరైన 40 మంది లబ్ధిదారులకు వైఎస్సార్ పెన్షన్ పింఛను కానుకలను శనివారం ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దేవి మాట్లాడుతూ వైఎస్సార్ పెన్షన్ కానుక ద్వారా వయస్సు మీద పడిన వృద్ధులు, ఆధారం కోల్పోయిన దివ్యాంగులకు, వితంతువులకు ప్రతి నెల కడుపునిండా ఆహారం లభిస్తుందన్నారు. నాయకులు ఇసరపు రాజు, నెల్లి గోవింద్‌నాయుడు, పఠాన్ నజీర్‌ఖాన్, బాల, ఆదినారాయణ, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.


నూతన పెన్షన్‌లను అందిస్తున్న కార్పొరేటర్ దేవి, వైఎస్సార్‌సీపీ నాయకులు